ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జగిత్యాల
జిల్లా వార్తలు
5★★
బుధవారం 21 ఫిబ్రవరి 2024

మట్టి రోడ్లకు సీసీ సొబగులు



జగిత్యాల, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): పల్లెల్లోని మట్టి రోడ్ల రూపురేఖలు మారనున్నాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో పల్లెల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. గ్రామాల్లో మట్టిరోడ్ల ఇబ్బందులను తొలగించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతీ సంవత్సరం ఆర్థిక సంవత్సరం చివరలో చర్యలు తీసుకుంటున్నది. జిల్లాలో రూ. 22.41 కోట్ల నిధులతో 379 పను లను పంచాయతీరాజ్, ఉపాధి హామీ శాఖల ఆధ్వర్యంలో పనులను గుర్తించారు. జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో 45 పనులకు గాను రూ. 5 కోట్లు, ధర్మపురి నియోజకవర్గంలో 89 పనులకు రూ 7.10 కోట్లు, కోరుట్ల నియోజకవర్గంలో 137 పనులకు రూ. 5 కోట్లు, వేములవాడ నియో జకవర్గంలో 246 పనులకు రూ. 2.20 కోట్లు, చొప్పదండి నియోజకవర్గంలో 62 పనులకు రూ. 3.11 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. సీసీ రహదారి నిర్మాణ పనులకు 90 శాతం నిధులు ఉపాధి హామీ పథకం ద్వారా సమకూరుతుండగా, మరో 10 శాతం నిధులు ప్రజాప్రతినిధుల కోటా నుంచి సమకూరుతాయి.

త్వరగా పూర్తి చేస్తాం

అబ్దుల్ రహమాన్, ఈఈ, పంచాయతీరాజ్, జగిత్యాల

సీసీ రోడ్లను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. మార్చి వరకు వీటిని పూర్తి చేయా ల్సి ఉంటుంది. ఇప్పటి నుంచే పనులు గుర్తించి ప్రారంభించాలని సూచిస్తున్నాం. సకాలంలో పనులు పూర్తి చేయకపోతే నిధులు వెనక్కి పోయే అవకాశం ఉంటుంది.

"పనులు చేయకుంటే నిధులు వెనక్కే..

ఈజీఎస్ కింద జిల్లాలోని పలు మండలాల్లో 2024-25 ఆర్థిక సంవ త్సరానికి గానూ నిధులు మంజూరయ్యాయి. రోడ్లను సకాలంలో పనులు చేయకుంటే నిధులు వెనక్కి వెళ్లే అవకాశముంది. గతంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. మరోవైపు గ్రామాల్లో పనులు చేసినప్పటికీ బిల్లులు అందక తాజా మాజీ సర్పంచులు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం సర్పంచులు లేకపోవడంతో అధికార పార్టీ నాయకులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మాజీ సర్పంచులకు పనులు అప్పగించినట్లు తెలుస్తోంది.

- ఉపాధి హామీ కింద కాలనీలకు కొత్త మెరుగులు
- గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణాలకు కసరత్తులు
- జిల్లాలో రూ. 22.41 కోట్లతో 379 పనులు

పల్లెల్లో శాశ్వత పనులపై దృష్టి...

పల్లె ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం నిధులతో శాశ్వత పనులు చేపట్టడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా పల్లెల్లో అధ్వానంగా ఉండే మట్టి రోడ్లను పూర్తిగా మార్చు చేస్తున్నారు. క్షేత్ర స్థాయిలో మట్టిరోడ్ల వివరాలు సేకరించి వీటన్నింటినీ మండలాలు, నియోజక వర్గాల వారీగా క్రోడీ కరించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలు సంయుక్తంగా ఈ ప్రతి పాదనలను సిద్ధం చేశాయి. జిల్లాలో మొత్తం 380 గ్రామ పంచాయతీలు ఉండగా వీటితో పాటు అనేక అనుబంధ గ్రామాలున్నాయి. ప్రస్తుతం పల్లెలో ఉన్న మట్టిరోడ్లను సీసీ రోడ్లుగా మార్చనున్నారు.

గ్రామాల్లో సీసీ రోడ్ల సందడి...

జిల్లాలోని పల్లె గ్రామాలకు సీసీ రోడ్డు పనులు మంజూరు కావడంతో నిర్మాణాల సందడి మొదలైంది. గతంలో మిగిలిన రోడ్లను పలు దఫాలో సీసీ రోడ్లుగా మార్చనున్నారు. నెమ్మదిగా మొదలవుతున్న పనులను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉన్నది. గతంలో పలు ప్రాంతాల్లో చేపట్టిన ఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్డు పల్లెల్లో కొత్తదనాన్ని ఇస్తున్నాయి. ఎప్పుడు మురికిగా కనిపించే గ్రామాల కాలనీల రోడ్లు సీసీ రోడ్లతో అం దంగా కనిపించేలా కసరత్తులు వేగవంతం చేస్తున్నారు.. వీటికి తోడు ము రికి కాల్వల నిర్మాణాలను చేపడుతుండటంతో గ్రామాల పరిసరాలు పరిశుభ్రంగా మారనున్నాయి.

మండలాల వారీగా మంజూరైన పనులు

జిల్లాలోని కొడిమ్యాల మండలానికి 32 పనులకు రూ. 1.61 కోట్లు నిధులు, మల్యాల 30 పనులకు రూ. 1.50 కోట్ల నిధులు, బుగ్గారంకు 11 పనులకు రూ. 1.05 నిధులు, ధర్మపురికి 20 పనులకు రూ. 1.50 కోట్ల నిధులు, గొల్లపల్లి మండలంలో 12 పనులకు రూ. 1.50 నిధులు, పెగడపల్లి 23 పనులకు రూ. 1.45 కోట్ల నిధులు, వెల్గటూరు మండలంలో 22 పనులకు రూ. 1.00 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. అదేవిధంగా బీర్‌పూర్ మండలంలో 4 పనులకు రూ. 50 లక్షలు నిధులు, జగిత్యాల అర్బన్ మండలంలో రూ. 20 లక్షలు, జగిత్యాల రూరల్ 19 పనులకు రూ. 2.15 కోట్ల నిధులు, రాయికల్ 14 పనులకు రూ. 1.40 కోట్లనిధులు, సారంగపూర్ 7 పనులకు రూ. 75 లక్షలు, ఇబ్రహీంపట్నం 29 పనులకు రూ. 1.10 కోట్ల నిధులు, కోరుట్ల 29 పనులకు రూ. 1.01 కోట్లు, మల్లాపూర్ 46 పనులకు రూ. 1.65 కోట్లు, మెట్‌పల్లి 21 పనులకు 1.60 కోట్లు, కథలాపూర్ 13 పనులకు రూ. 65 లక్షలు, మేడిపల్లి మండలంలో 33 పనులకు రూ. 1.5 కోట్లు నిధులు మంజూరయ్యాయి.

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాల, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరాల వార్షిక పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. పరీక్ష కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతీ కేంద్రంలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి నారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా రూపొందించాలి

జిల్లాలో పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వివిద ప్రభుత్వ శాఖల అధికారులతో ఓటరు జాబితా తయారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పారదర్శకమైన ఓటరు జాబితాను తయారు చేయాలని సూచించారు. ప్రముఖులు, ముఖ్యుల పేర్లు తప్పి పోకుండా చూడాలని, అర్హత గల వారిని ఓటరుగా నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్‌డీఓ రాజేశ్వర్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి లక్ష్మీనారాయణ,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పది పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి

జగిత్యాల, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని డీఈవో జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని పద్మనాయక మినీ కల్యాణ మండపంలో పదో తరగతి పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, కస్టోడియన్లు, వెహికల్ ఇన్‌చార్జిలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే నెల 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షల నిర్వహణ ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రంలోనికి సెల్ ఫోన్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించవద్దని, పరీక్ష విధులలో పాల్గొనే అధికారులు సైతం సెల్ ఫోన్లు వెంట ఉంచుకోవద్దని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

'పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి'

కొడిమ్యాల, ఫిబ్రవరి 20 : పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు నిర్భయంగా పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఇపాక్ట్ ఇంటర్నేషనల్ కరీంనగర్ డైరెక్టర్ వెంకట్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని హిమ్మతురావుపేట గ్రామంలో ఇపాక్ట్ ఇంటర్నేషనల్ కరీంనగర్ డైరెక్టర్ అప్పన్నగారి వెంకట్‌రావు పర్యవేక్షణలో పది మంది స్పీకర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్షిక పరీక్షలు ఎలా రాయాలి, భయాన్ని ఎలా విడిచిపెట్టాలి, మన లక్ష్యం, భవిష్యత్తు ప్రణాళికలపై మండలంలోని వివిధ గ్రామాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కలిపించారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారికి జడ్పీటీసీ ప్రశాంతి, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కృష్ణారావు ఆతిథ్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, ఎంపీటీసీ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీవో స్వరూప, ఎంఈవో అయిత శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, పాల్గొన్నారు. ప్రోగ్రాం ఇన్‌చార్జిగా సురేష్ వ్యవహరించారు.

ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పుష్పార్చన

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 20 : పట్టణంలోని పెద్దమ్మ ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పుష్పార్చన మహోత్సవ కార్యక్రమాన్ని భక్తులు, మహిళలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని పెద్దమ్మ ఆలయంలో ఉదయం నుంచి అమ్మవారికి, శ్యామలదేవి, కాత్యాయనీ దేవి, శ్రీవల్లి దేవి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు, పూజలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. స్పటిక షణ్ముఖేశ్వరునికి గోక్షీర అభిషేకం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఆలయ పురోహితుడు మదన్‌శర్మ మంత్రోచ్చాల మధ్య మహిళలచే వైభవంగా జరిపించారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్యాల, ఫిబ్రవరి 20: మండలంలోని రూ.1.50కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. అన్ని గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించగా పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో స్వాతి నాయకులు ఆనందరెడ్డి, ఆదిరెడ్డి, శోభరాణి, శ్రీనివాస్ గౌడ్, ముత్యం శంకర్, లక్ష్మారెడ్డి, వంశీధర్, నరసింహారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, లక్ష్మణాచారి, శ్రీకాంత్, ప్రసాద్, వినయ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

చక్కర్లు కొట్టిన విమానం

ఆసక్తిగా వీక్షించిన జనాలు

జగిత్యాలరూరల్, ఫిబ్రవరి 20 : జగిత్యాల రూరల్ మండలంలోని గుల్లపేట, కల్లెడ, సోమన్‌పల్లి, హబ్సీపూర్, సంఘంపల్లి ప్రాంతాల్లో ఓ విమానం చక్కర్లు కొట్టినట్లు ఆయా గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. గ్రామాల్లో విమానం చక్కర్లు కొట్టడంతో జనాలు ఆసక్తిగా గమనించారు. విమానం గ్రామాల్లో అతి దగ్గరగా ప్రయాణించడంతో ఈ విషయం పలు గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది.

'శ్రావణి నిజాలు తెలుసుకుని మాట్లాడాలి'

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 20 :ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిపై ఆరోపణలు చేసి మాట్లాడే ముందు అసలు నిజాలు తెలుసుకుని మాట్లాడాలని బీజేపీ నాయకురాలు శ్రావణికి కాంగ్రెస్ పార్టీ జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మంగళవారం మోహన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండు నాలుకల దోరణి ఉన్న నాయకురాలు శ్రావణి అని మండిపడ్డారు. బీజేపీలో ఉన్న అంతర్గత కలహాలను సరిచేసుకుని మాట్లాడాలన్నారు. నాయకులు బండ శంకర్, గుండ మధు, రఘువీర్, మన్సూర్, రాజేందర్, రాము, అశోక్ ఉన్నారు.

అడ్లూరికి పరామర్శ

ధర్మపురి, ఫిబ్రవరి 20: రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ ఆసుప త్రిలో చికిత్స పొందుతున్న ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మంగళవారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావుతో పాటు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ పరామర్శించారు. సంఘటన జరిగిన తీరు, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 20 :అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని 13వ వార్డులో ఎమ్మెల్సీ మంగళవారం పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. నాయకులు కమాల్ ఉన్నారు. అనంతరం పట్టణంలోని మార్కండేయ దేవాలయ ఆవరణలో పద్మశాలి అఫిషొయల్స్, ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

వ్యక్తి అదృశ్యం

కొడిమ్యాల, ఫిబ్రవరి 20 : మండలంలోని నమిలికొండ అనుబంద గ్రామమైన గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన గాడిచెర్ల రాజేందర్‌రెడ్డి కనిపించడం లేదని అతని తండ్రి గాడిచెర్ల బాపురెడ్డి మంగళవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై ఎస్. సందీప్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

కొడిమ్యాల, ఫిబ్రవరి 20 : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు మంగళవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతక ముందు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి. లావణ్య మాట్లాడుతూ పదిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రానున్న వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన అధికారులతో త్రాగునీరు, వైద్య ఆరోగ్యం, వ్యవసాయం తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకరతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రానున్న వేసవి కాలంలో నియోజకవ ర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రజలకు తాగునీటి ఎద్దడి సమస్యలు రాకుండా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో బోర్లకు మరమ్మతుల చేయాలని ఆదేశించారు. ధర్మపురి కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. 30 పడకలు గల ఆసుపత్రిలో 12 మంది డాక్టర్లు డిప్యూటేషన్‌పై పనిచేస్తున్నారని, ఇంకా సివిల్ పనులు నిర్వహిస్తున్నట్లు, అవసరమైన ఎక్విప్‌మెంట్ కమిషనర్ కార్యాలయానికి లేఖలు రాసినట్లు జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్యురాలు సుదక్షణ దేవీ వివరించారు. 50 పడకలు గల మాతా శిశు ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, బిల్లుల చెల్లింపులు కావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చారు. ఈకార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్

జగిత్యాల, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని జడ్పీ కార్యాలయంలో ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. మహాత్మ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం లక్ష్యాన్ని నిజం చేసిన ఘనత గత ప్రభుత్వంలోని ముఖ్య మంత్రి కేసీఆర్‌తో సాధ్యమైందన్నారు. గ్రామాల్లో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ దామాలు బీఆర్ఎస్ సర్కారు నెలకొల్పి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గత ప్రభుత్వ హయాంలోని సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, నూతన ప్రభుత్వం అమలు చేసే పథ కాలను సమన్వయంతో ప్రజలందరికీ అందే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు. పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలన్నారు. గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, సెక్రటరీల సహకారంతో గ్రామాలలో శానిటేషన్, పచ్చద నం పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీసీ ఈవో గౌతంరెడ్డి, డిప్యూటీ సీఈవో రఘువరన్, డీఆర్‌డీఏ సంపత్‌రావు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

జడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసిన ట్రస్మా నేతలు

జిల్లాలో ఇటీవల నూతనంగా ఎన్నికయిన తెలంగాణ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసి యేషన్ (ట్రస్మా) కార్యవర్గ సభ్యులు మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించడంతో పాటు శాలువలతో సత్కరించారు. ట్రస్మా జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికయిన శ్రీధర్‌రావు, ప్రధాన కార్యదర్శి మహదేవ్, కోశాధికారి కృష్ణ ప్రసాద్‌లను జడ్పీ చైర్‌పర్సన్ సన్మానించి అభినందించారు. ట్రస్మా నూతన కార్యవర్గానికి తన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పలువురు ట్రస్మా సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దావ వసంత

28న జగిత్యాల రూరల్ ఎంపీపీ ఎన్నిక

జగిత్యాలరూరల్, ఫిబ్రవరి 20 : కొంతకాలంగా జగి త్యాల రూరల్ ఎంపీపీ స్థానానికి ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మండలపరిషత్ సభ్యులు చేస్తున్న నిరసన ఫలించబోతుంది. కొన్ని సంవత్సరాలుగా రూరల్ ఎంపీపీ స్థానం కోసం ఎన్నిక నిర్వహించాలని పలువురు మండల సభ్యులు, ప్రజాప్రతినిధులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ వస్తున్నారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులతో జగిత్యాల రూరల్ ఎంపీపీ ఎన్నికకు లైన్ క్లియర్ అయింది. రూరల్ ఎంపీపీ పదవి బీసీ జనరల్‌కు కేటాయించగా ఎంపీపీగా ఉన్న చల్‌గల్ ఎంపీటీసీ గాజర్ల గంగారాంగౌడ్ కొవిడ్‌తో మృతి చెందాడు. అప్పటి నుంచి పొలాస ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ పాలెపు రాజేంద్రప్రసాద్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రూరల్ ఎంపీపీ పదవి భర్తీచేయాలని పలుమార్లు విజ్ఞప్తిచేసిన, మండల సభ్యులు నిరసన తెలిపిన ఎన్నిక నిర్వహించలేదు.

తాజాగా ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసా రథి 28న ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎన్నిక నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేశారు.

కార్యవర్గానికి ఘన సన్మానం

జగిత్యాల, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికయిన ఏలూరి శ్రీనివాస్ రావు, ఏనుగుల సత్యనారాయణలను జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు గంగుల సంతోష్ కుమార్ ఘనంగా సన్మానించారు. హైద్రాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యుల ను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రమేశ్, ఉపాధ్యక్షులు బద్దం రాజేందర్ రెడ్డి, విజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

బీర్‌పూర్, ఫిబ్రవరి 20: బీర్‌పూర్ లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఉత్సవాలలో భాగంగా రెండవ రోజైన మంగళవారం ఆలయంలోని స్వామి వారి సన్నిధిలో అర్చకులు ప్రత్యేక పూజలు చేసి అంకురార్పణ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్, ఉత్సవ కమిటీ సభ్యులు స్వామాట్, అర్చకులు సంతోష్, మధు కుమార్, సంతోష్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

కొడిమ్యాల, ఫిబ్రవరి 20 : మండలంలోని నర్సింహులపల్లి గ్రామంలోని బీసీ కాలనీలోని రేకుల షెడ్డులో మంగళవారం దాడి చేసి 56 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు మల్యాల సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ఈ బియ్యాన్ని నిల్వ చేసినట్లు సమాచారం అందినట్లు డిప్యూటీ తహసీల్దార్ తెలిపారు. ఈ దాడుల్లో మల్యాల సివిల్ సప్లై ఇన్స్‌పెక్టర్ స్వామి, కొడిమ్యాల పోలీసులు ఉన్నారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై అధికారులు మాట్లాడుతూ పీడీఎఫ్ బియ్యం ఎవ్వరైనా క్రయ, విక్రయాలు చేసిన, అక్రమ రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

రసాభాసగా మున్సిపల్ బడ్జెట్ సమావేశం

ఎజెండా అంశాలలో కొన్నింటిని తొలగించాలని కౌన్సిలర్ల నిరసన

కోరుట్ల, ఫిబ్రవరి 20 : మున్సిపల్ బడ్జెట్ సమావేశం వాడివేడిగా సాగింది. బడ్జెట్ ఏజెండా అంశాలలో కొన్నింటిని తొలగించాలని ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్ల్ సమావేశం మందిరంలోని పోడియం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య - అనిల్ అధ్యక్షతన 2024-25 ఆర్థిక సంవత్సంకు గాను మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని అధికారులు నిర్వహించంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ హజరఅయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు బడ్జెట్ ఏజెండా అంశాలను సభ్యుల ముందుంచగా వాటిలో కొన్ని అంశాలను తొలగించాలని సభ్యులు పట్టుబట్టారు. నాలుగు అంశాలను తొలగించాలని పోడియం వద్ద బైటాయించి కౌన్సిలర్ నిరసన తెలిపారు. సంబందిత విషయంపై అధికారులకు, ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. మొదట కౌన్సిలర్ అడెపు కమలతో పాటు పలువురు కౌన్సిలర్ల్ మాట్లాడుతూ జనరల్ ఫండ్ నుంచి దాదాపు రూ 5 కోట్ల అదనపు భారం పడుతుందన్నారు. ఇప్పటికే మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు 3 నెలుగా జీతాలు అందించడం లేదని ఈ అంశాలను తొలగించి వారి జీతాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎజెండా అంశంలోని 10వ అంశం హరిత హారం కార్యక్రమం కింద మొక్కలు సంరక్షించుటకు కార్మికులను ఎంగేజ్ చేయడానికి రూ. 20.20 లక్షల నిదులు కేటాయించడాన్ని తప్పు పడుతూ కౌన్సిలర్ అడెపు కమల, ఎంబేరీ నాగభూషణం, శీలం జయలక్ష్మి, తిరుమల వసంత, నాజీయా, లోకిని వెంకటేష్, సంగ మాలతీ నిరసన తెలిపి పోడియం వద్ద బైటాయించారు. బీజేపీ కౌన్సిలర్ల్ పెండం గణేష్, మ్యాడవేణి నరేష్ అంశంను వ్యతిరేకించారు. దీంతో సభలో వాడి వేడి చేలరేగింది. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడారు. సభ్యుల సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తానని, సభ్యులు సభా దృష్టికి తీసువచ్చిన అంశాలను అధికారులు పరిశీలించాలని సూచించినట్లు మున్సిపల్ అధికారలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ తిరుపతి, వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, డీఈఈ అభినయ్, టీపీవో ప్రవీణ్, టీపీఎస్ రమ్య, మేనేజర్ రాకేష్ పాల్గొన్నారు.



బైటాయించి నిరసన తెలుపుతున్న కౌన్సిలర్లు

A VI ANAND FANTASY
From the Director of
SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా
11.00,2.30,6.00,9.00	11.00,2.15,6.00,9.15	11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
11.15,2.30,6.15,9.30	11.15,2.15,6.15,9.15	11.15,2.30,6.15,9.45
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	బిఎస్ఎమ్ - మదీనగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
10.00,12.30,3.15,5.50,8.30,11.00	10.50,1.50,4.50,7.50,10.50	11.00,2.00,5.00,8.00,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
10.25,10.45,1.20,4.15,7.15,10.20	10.30,1.30,7.30,10.30	11.00,2.00,5.00,8.00,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
10.50,1.50,4.50,7.50,10.50	10.40,1.40,4.40,7.40,10.40	11.00,2.00,5.00,8.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరా మాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
10.05,2.05,5.05,8.05,11.00	10.00,1.10,7.35,10.45	10.20,1.20,7.50,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
10.20,1.20,7.50,10.50	10.00,1.10,7.35,10.45	10.50,1.50,7.50,10.50
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
10.40,1.40,4.40,7.40,10.40	10.00,1.10,4.20,7.30,10.40	10.30,1.30,4.30,7.30,10.30
PVR గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
10.30,1.30,5.25,7.50,10.50	10.30,1.40,8.00,11.10	10.30,1.00,4.30,7.00,10.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
10.10,1.10,4.10,7.10,10.10	10.00,1.10,4.20,7.30,10.40	9.00,11.45,2.30,5.15,8.00,10.45
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
10.20,1.20,4.20,7.20,10.20	10.40,1.25,4.25,7.20,10.15	11.15,2.00,4.50,7.50,10.40
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినిమాస్ - ఆర్.సి.పురం	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
10.40,1.40,4.40,7.40,10.40	10.50,1.45,4.40,7.35,10.30	11.00,1.50,4.40,7.30,10.30
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
10.50,1.50,4.50,7.50,10.50	10.45,1.40,4.35,7.30,10.25	11.00,2.15,6.00,9.15
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	షా షహెన్‌షా - చింతల్
10.50,1.50,4.50,7.50,10.50	10.45,1.40,4.35,7.30,10.25	11.15,2.30,6.15,9.30
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
11.00,2.00,5.00,8.00,11.00	10.45,1.40,4.35,7.30,10.25	9.30,10.30,12.30,1.30,3.30,
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	1.30,6.30,7.30,9.30,10.30
10.40,1.40,4.40,7.40,10.40	10.50,1.45,4.40,7.35,10.30	జె.పి.సినిమాస్ - చందానగర్
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	10.45,1.40,4.35,7.30,10.25
10.30,1.30,7.30,10.30	10.50,1.45,4.40,7.35,10.30	

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
11.15,2.30,6.15,9.30	11.15,2.30,6.15,9.30	11.15,2.15,6.15,9.15
ముక్త 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
11.30,2.30,6.00,9.15	11.00,2.30,6.00,9.30	11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్	పుష్ప 70 ఎ/సి - కాటేదాన్
11.45,2.45,6.45,9.45	11.00,2.15,6.00,9.15	11.00,2.15,6.00,9.15
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
11.30,2.45,6.30,9.45	11.15,2.30,6.15,9.30	11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
11.30,2.30,6.30,9.30	11.00,2.00,6.00,9.00	11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
11.00,2.00,6.00,9.00	11.30,2.30,6.30,9.30	11.00,2.00,6.00,9.00
తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	వైజయంతి 70 ఎ/సి - నాచారం	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
11.00,2.00,6.00,9.00	11.00,2.00,6.00,9.00	11.15,2.15,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్	ముకుంద్ 70 - మేడ్చల్
11.00,2.00,6.00,9.00	11.00,2.15,6.00,9.15	11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	BR హైటెక్ - మాదాపూర్	
11.00,2.00,6.00,9.00	11.00,2.15,6.00,9.15	

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
ఎస్2 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
మల్టిప్లెక్స్ - గద్వాల్
మనోహర్ 70 - నారాయణపేట్
శ్రీ సాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
అశోక 70 - కల్వకుర్తి
శ్రీనివాస 70 - చౌటుప్పల్
ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మెదక్
నల్గొండ
నిజామాబాద్
ఖమ్మం
రంగారెడ్డి
మహబూబ్‌నగర్
రాయచూర్
కరీంనగర్

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
బిఎస్ఎమ్ - మదీనగూడ
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
మరియు మీ అభిమాన థియేటర్లలో
CONTACT:9246647336

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | తారకరామ 70ఎంఎం - కాచిగూడ | శ్రీరమణ 35ఎంఎం - అంబర్‌పేట
ఏషియన్ సత్యం - అమీర్‌పేట | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



CONTACT NO: 6309706910

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | BR హైటెక్ - మాదాపూర్

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	PVR గలేరియా - పంజాగుట్ట	మూవీటైమ్ - అమీర్‌పేట	ఏషియన్ రాధిక - కాప్రా
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ప్యారడైజ్ మాల్ - సనత్‌నగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX బిఎస్ఎమ్ - మదీనగూడ	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	PVR ఎస్2 నోము - మల్లాపూర్	సుధా - శాలిబండ	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్	షా షహెన్‌షా - చింతల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	లక్ష్మీనరసింహ - మియాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి	వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
			మరియు మీ అభిమాన థియేటర్లలో

GEETHA FILM DISTRIBUTORS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట్ | వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల
శ్రీకృష్ణ 70ఎంఎం - ఆలియాబాద్ | SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు | సాయిపూజ 70ఎంఎం - సూరారం | లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అట్రియమ్ - గచ్చిబౌలి	మంత్రామాల్ - అత్తాపూర్	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	టివోలి - సికింద్రాబాద్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఎస్2 నోము - మల్లాపూర్	సుధా - శాలిబండ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	సినిమాస్ - బాలానగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎం.పి మాల్ - కాచిగూడ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	సినిమాస్ - చందానగర్	షా షహెన్‌షా - చింతల్
గలేరియా - పంజాగుట్ట	బిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	లక్ష్మీనరసింహ - మియాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
ఐకాన్ - హైటెక్‌సిటీ	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి


SRI VIJAYA FILMS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం - ఎ/సి, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

ఆర్టీసీ ఏర్పాట్లు పరిశీలించిన ఈడీ



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఈడి పివి మునిశేఖర్

భగత్‌నగర్, ఫిబ్రవరి 20: మేడారం జాతరను పురస్కరించుకుని కరీంనగర్ బస్‌స్టేషన్‌లో ఏర్పాట్లను ఆర్టీసీ ఈడి పివి మునిశేఖర్ మంగళవారం పరిశీలించారు. మేడారం సమ్మక్క క్యాంపులో భక్తులకు ఏర్పాటు చేసిన నదుపా యాలను, అందుబాటులో ఉన్న బస్సులు, భక్తుల రద్దీని పరిశీలించి అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీఆర్‌ఎం ఎన్‌సుచరిత, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఎస్‌భూపతిరెడ్డి, డిపో మేనేజర్‌లు ఎల్‌మల్లేశం, మల్లయ్య ఉన్నారు.

భూ కబ్జా కేసులో బీఆర్ఎస్ నాయకుడి అరెస్టు

- మరో 8 మందిపై కేసు నమోదు



నందెల్లి మహిపాల్‌ను కోర్టుకు తీసుకెళ్తున్న రూరల్ సీఐ ప్రదీప్‌కుమార్

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 20 : నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి, భూఆక్రమణకు సంబంధించిన కేసులో బీఆర్ఎస్ నాయకుడు నందెల్లి మహిపాల్‌ను మంగళవారం కొత్తపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో నందెల్లి మహిపాల్‌తో సహా చిట్యాల కిష్టమ్మ, గుండ రాజమల్లు, గంగాధర కనకయ్య, నక్క జితెందర్, నక్క పద్మ, తాటిపాముల రాజు, కొత్తకొండ శ్రీను అలియాస్ మైకేల్ శ్రీను, మాజీ కొత్తపల్లి తహసీల్దార్ చిల్ల శ్రీనివాస్‌లు నిందితులుగా ఉన్నారు. వీరందరిపై ఐపీసీ సెక్షన్ 467, 468, 471, 420, 386, 506, 120బి రెడ్‌విత్ 34 కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ3గా ఉన్న నందెల్లి మహిపాల్‌ను కొత్తపల్లి పోలీసులు ఉదయం అదుపులోకి తీసుకుని సుదీర్ఘ విచారణ అనంతరం సాయంత్రం కోర్టులో హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ చేస్తూ జడ్జి ఆదేశాలతో కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. ఈ కేసులో మిగతా 8 మంది నిందితులను కూడా త్వరలో అరెస్టు చేయనున్నట్లు సమాచారం. ఎర్రం కనకారెడ్డి 2008 సంవత్సరంలో సర్వే నెంబరు 776, 777, 778లో 15 గుంటల స్థలాన్ని చిట్యాల కిష్టమ్మ, గంగాధర కనకయ్యతో కలిసి మోసపూర్వకంగా ఎర్రం కనకారెడ్డి అనే వ్యక్తి భూమిని కాజేయాలని నకిలీ సేల్ అగ్రిమెంట్ డీడ్‌ను రాజమల్లు పేరిట సృష్టించినట్లు పోలీసులు తెలిపారు. ఈ నకిలీ సేల్ అగ్రిమెంట్ డీడ్ ఆధారంగా ముందుగా ఎర్రం కనకారెడ్డి పేరిట ఉన్న ఒరిజినల్ అగ్రిమెంట్ డీడ్ ధ్రువపత్రాన్ని వారికున్న అధికార బలంతో రద్దు చేయించినట్లు తెలిపారు. అనంతరం ఆ భూమిని గుండా రాజమల్లు పేరిట రిజిస్ట్రేషన్ చేయించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆ భూమి తదుపరి పక్క జితేందర్, నక్క పద్మలకు విక్రయించారని, వారి నుంచి కొంత భాగం తాటి పాముల రాజుకు, కొత్తకొండ శ్రీను అలియాస్ మైకేల్ శ్రీనుకు విక్రయించే ప్రయత్నం చేశారని తెలిపారు. దీంతో బాధితుడు న్యాయం కోసం కోర్టులో పిటిషన్ వేయగా నందెల్లి మహిపాల్ బాధితుడిని పిలిపించి పిటిషన్ వాపసు తీసుకోవాలని లేదంటే చంపుతానని బెదిరించడమే కాకుండా సమస్య పరిష్కరించేందుకు తనకు 4 గుంటల భూమిని తన పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారన్నారు. నిందితులంతా మాజీ తహసీల్దార్ చిల్ల శ్రీనివాస్‌ను కలిసి అతని సహకారంతో కోర్టులో పెండింగ్ ఉన్నప్పటికీ నిందితుల పేరిట మ్యుటేషన్ చేయించినట్లు తెలిపారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 20: నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (దన్గర్‌వాడీ)లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్‌సీఈఆర్‌టీ తెలంగాణ, డీఈవో అనుమతితో సైన్స్ టాలెంట్ టెస్ట్-24ను నిర్వహించారు. జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం, బయాలజికల్ సైన్స్ ఫోరం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా సైన్స్ ఆఫీసర్ చాడ జైపాల్‌రెడ్డి అధ్యక్షుడిగా వ్యవహరించగా సెక్టోరియల్ ఆఫీసర్ కర్ర అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నెల 18న నిర్వహించిన మండలస్థాయి ఆన్‌లైన్ సైన్స్ టాలెంట్ టెస్టులో గెలుపొందిన 44 మంది విద్యార్థులు జిల్లాస్థాయి టెస్ట్‌లో పాల్గొన్నారని, ఇందులో నుండి నలుగురిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు జైపాల్‌రెడ్డి తెలిపారు. మొదటి బహుమతిని ఎస్.నాగలక్ష్మి (టిఎస్‌ఎంఎస్‌గంగాధర), రెండవ బహుమతి బి.హర్షిని (జడ్పీహెచ్‌ఎస్ కోరపల్లి), మూడవ బహుమతి బి.నక్షత్ర (జడ్పీపిహెచ్‌ఎస్, కొత్తపల్లి), యు.శ్రీచక్ర గెలుచుకున్నట్లు ప్రకటించారు.

ఎల్‌ఎల్‌బీ ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్,ఫిబ్రవరి20: శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో డిసెంబర్ 2023లో నిర్వహించిన ఎల్‌ఎల్‌బీ ఐదవ సెమిస్టర్(రెగ్యులర్, బ్యాక్‌లాగ్)లా ఫలితాలను విడుదల చేసినట్లు మంగళవారం శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్వి శ్రీరంగప్రసాద్ తెలిపారు.యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో చూసుకోవాలన్నారు.

భూకబ్జాను అడ్డుకున్నందుకు దాడి

- కౌన్సిలర్‌పై క్రిమినల్ కేసు నమోదు

జమ్మికుంట, ఫిబ్రవరి 20: ప్రభుత్వ భూమిలో అక్రమంగా బోర్ వేస్తుండగా అడ్డుకున్న మాజీ వార్డు సభ్యుడు, అతని సన్నిహితులపై రాడ్డుతో దాడి చేసిన సంఘటనలో కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్‌పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరగంటి రవి మంగళవారం తెలిపారు. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. రామన్నపల్లిలో కౌన్సిలర్ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా బోర్ వేస్తున్నాడని తెలుసుకున్న మాజీ వార్డు సభ్యుడు కొలగాని రాజేందర్ తన సన్నిహితులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నాడు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా బోర్ ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. అక్కడే ఉన్న కౌన్సిలర్ ఎన్ని రోజులు నన్ను ఇలా టార్చర్ పెడుతారంటూ ఆగ్రహంతో ఇనుప రాడ్డుతో వారిపై దాడి చేశాడు. పలువురు స్వల్ప గాయాలతో తప్పించుకోగా మేడిపల్లి మల్లయ్య తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. రెండు నెలల క్రితం కబ్జా విషయమై తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయడం వల్లే మనసులో పెట్టుకుని హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. బీఆర్ఎస్ కౌన్సిలర్‌గా ఉన్న రవీందర్ ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు ఆసుపత్రికి చేరుకుని గొడవకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దాడులు దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలు పుణరావృతం కాకుండా చూడాలన్నారు.

● షోకాజ్ నోటీస్‌లు జారీ

జమ్మికుంట 3వ వార్డు కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్‌కు జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. అవినీతి అక్రమాలకు ఎవరు పాల్పడినా సహించేది లేదని చెప్పారు.

దాడి ఘటనలో నలుగురిపై కేసు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 20: రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇరువర్గాలు పరస్పరం దాడికి దిగిన సంఘటనలో కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం సోమారిపేట, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్, అక్కపల్లి గ్రామాలకు చెందిన శివరాత్రి బాలకృష్ణ, అతడి బావ బత్తుల కృష్ణంరాజు, మందాటి శ్రీశైలం, మందాటి అశోక్‌పై కేసు నమోదు చేశామని ఎస్సై రమాకాంత్ మంగళవారం తెలిపారు. మండలంలోని అక్కపల్లికి చెందిన మందాటి శ్రీశైలం, మందాటి అశోక్ ద్విచక్ర వాహనంపై మండల కేంద్రంలోని రెండో బైపాస్ రోడ్‌పై వెళ్తున్నారు. సోమారిపేటకు చెందిన బాలకృష్ణ, బొప్పాపూర్‌లోని కృష్ణంరాజు, లక్ష్మీ బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. రోడ్డు ప్రమాదానికి కారణమని పేర్కొంటూ ఇరువర్గాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి.

పంచాయతీ సెక్రెటరీ రిమాండ్

గంభీరావుపేట, ఫిబ్రవరి 20: గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామ పంచాయతీ సెక్రెటరీ మజీద్‌పై కేసు నమోదు చేసి మంగళవారం రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై రాంమోహన్ తెలిపారు. 2022-2023 సంవత్సరంలో గంభీరావుపేట గ్రామ పంచాయతీ సెక్రెటరీగా పనిచేసిన సమయంలో మజీద్ రికార్డులు ఫోర్జరీ చేసినట్లు విజయలక్ష్మణ్ ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఇంటి నంబరు 4-1-100కి అదనంగా ఇంటి నంబరు 4-1-100/1 సృష్టించి రికార్డులను తారుమారు చేశాడన్నారు. రికార్డులు ఫోర్జరీ చేసినందుకు పంచాయతీ సెక్రెటరీ మజీద్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



బోనంతో బారులు తీరిన భక్తులు

వేములవాడ, ఫిబ్రవరి 20 : వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధంగా ఉన్న బద్దిపోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బద్దిపోచమ్మ అమ్మవారికి బోనం చెల్లించేందుకు భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి.

రాజన్న హుండీ ఆదాయం కోటి 77 లక్షలు

వేములవాడ: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం ఖజానాకు హుండీ రూపంలో ఒక కోటి 77లక్షల పైచిలుకు ఆదాయం సమకూరింది. 13 రోజుల వ్యవధిలో భక్తులు శ్రీ స్వామివారి హుండీలలో సమర్పించిన నగదు, బంగారు, వెండి కానుకలను ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో గట్టి బందోబస్తు మధ్య మంగళవారం లెక్కించారు. ఈ సందర్భంగా ఒక కోటి 77 లక్షల 74 వేల, 752 రూపాయల నగదు, 284 గ్రాముల 253 మిల్లిగ్రాముల బంగారం, 11 కిలోల, 300 గ్రాముల వెండి లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయ ఈఓ డి కృష్ణప్రసాద్ పర్యవేక్షణలో ఆలయ ఏఈఓలు ఎస్ హరికిషన్, జయకుమారి, బి శ్రీనివాస్, పి నవీన్, ఆలయ ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పాటు శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న కార్మికులు జీతాలు చెల్లించాలి

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 20: రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు బండారి శేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా ఆసుపత్రి ఎదుట కార్మికులు దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులను కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న రెండు నెలల జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 306 జీవో ప్రకారం కార్మికులకు రూ. 16000జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికలకు సక్రమంగా జీతాలు రావడం లేదని ఆరోపించారు. కరీంనగర్‌లో రెండు నెలలు, హుజురాబాద్‌లో నాలుగు నెలలుగా కార్మికలు జీతాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కార్మికులు ఇంటి అద్దె, నిత్యవసర వస్తువులు తెచ్చుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఈ విషయమై కాంట్రాక్టర్‌ను సంప్రదిస్తే 2023 జూలై నుంచి ప్రభుత్వ బడ్జెట్ విడుదల చేయలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బడ్జెట్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పి అరుణ్, ఉపాధ్యక్షురాలు ఎన్ శారద, అలీమ్, అంజలి, శంరమ్మ, నరేష్, రాకేశ్, శ్రీను, రవిప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 20: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆద్వర్యంలో కలెక్టరేట్ ఎదుట దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు పదివేల కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. స్కాలర్‌షిప్ భిక్ష కాదని, విద్యార్థుల హక్కు అని, వాటిని విడుదల చేయకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని విమర్శించారు. ప్రైవేటు ఇంజనీరింగ్, డిగ్రీ కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కరీంనగర్‌లో విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. అవి ఆత్మహత్యలు కాదని, ప్రభుత్వ హత్యలని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు, రాష్ట్ర లా ఫోరం కన్వీనర్ నక్క ప్రమోద్, నితీష్, అనూష, మధు, బామండ్ల నందు, శ్రీవర్ధన్, నాగరాజు, అనూష, వంశీ, అరుణ్, సాయికృష్ణ, యోగేశ్, ప్రదీప్, అబ్దుల్ పాల్గొన్నారు.

భక్తులతో కిక్కిరిసిన కొండగట్టు



భక్తుల క్యూలైను

మల్యాల, ఫిబ్రవరి 20: కొండగట్టు ఆంజన్న క్షేత్రం మంగళవారం వేలాది భక్తులతో కిక్కిరిసింది. సోమవారం రాత్రికే కొండపైకి చేరుకున్న భక్తులు వేకువజాము నుంచే స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. అంజన్న దర్శనం అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారిని కూడా దర్శించుకున్నారు. భక్తుల రద్దీ రోజంతా కొనసాగింది.

ఎస్‌యూకు రూ.20 కోట్ల కేంద్ర నిధులు

- ఉప కులపతి ఎస్.మల్లేశ్



ప్రధాని వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వీసీ మల్లేశ్

గణేశ్‌నగర్, ఫిబ్రవరి20: శాతవాహన విశ్వ విద్యాలయానికి ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ పథకం కింద రూ.20 కోట్లు మంజూరయ్యాయని ఉప కులపతి ఎస్.మల్లేశ్ ప్రకటించారు. మార్చి 2022లో విశ్వవిద్యాలయానికి యూజీసీ 12(బి) హోదా సాధించామని తెలిపారు. మంజూరైన 20 కోట్ల నిధుల్లో 10 కోట్ల రూపాయలు భవనాలకు, 6 కోట్ల రూపాయలు నూతన ఆవిష్కరణలకు, 4కోట్లు సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి కోసం వినియోగిస్తామని వివరించారు. మంగళవారం ప్రధాని మోదీతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప కులపతి మల్లేశ్, రిజిస్ట్రార్ ఆచార్య ఎం. వరప్రసాద్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయానికి నిధులు విడుదల చేసిన ప్రధానమంత్రి మోదీకి, రాష్ట్ర ప్రభుత్వానికి వీసీ కృతజ్ఞతలు తెలిపారు.

రెన్యూవల్ కాని ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 20: ప్రభుత్వ పరంగా రెన్యూవల్ కాని ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఫైర్ సేఫ్టీ, పార్కింగ్, పోల్యూషన్ అనుమతులు లేకుండా, స్థానికంగా డాక్టర్లు ఉండడం లేదని ఆరోపించారు. డాక్టర్లు లేకున్నా సూపర్ స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ పేర్లతో ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. కన్సల్టేషన్ వైద్యులతో పలు రకాల పరీక్షలు చేపిస్తూ, ఐసీయూ, జనరల్ రూములు, వెంటిలేటర్ చార్జీల పేరుతో లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి, గతంలో అనుమతి తీసుకున్న ఆసుపత్రులు రినివల్ చేసుకోలేదని ఆరోపించారు. దీనిపై నిజ నిర్ధారణ కమిటీ వేసి నిభందనలు పాటించని ఆసుపత్రులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నరేష్, ఉపాధ్యక్షుడు లక్పతి, నగర ప్రధానకార్యదర్శి రవీందర్‌నాయక్, ప్రేమ్‌చంద్ పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 20: మండలంలోని కనుకులగిద్దె గ్రామానికి చెందిన గీత కార్మికుడు తాటి చెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడి గాయపడిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తాళ్లపల్లి అశోక్‌గౌడ్ తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తున్న క్రమంలో మోకు జారటంతో కిందపడ్డాడు. గమనించిన స్థానిక తోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



రాజేశం(ఫైల్)

ఎండపల్లి, ఫిబ్రవరి 20 : మండలంలోని సూరారం గ్రామానికి చెందిన చెల్పూరి రాజేశం(53) అనే రైతు విద్యుదాఘాతంతో మంగళవారం మృతి చెందాడు. ధర్మపురి సీఐ, వెల్గటూర్ ఎస్ఐ కథనం ప్రకారం.. సూరారం గ్రామానికి చెందిన రాజేశం తన వ్యవ సాయ భూమిలో మక్క సాగు చేస్తున్నాడు. సోమవారం సాయంత్రం వరకు పొలంలోనే పనులు చేసుకున్నాడు. తిరిగి ఇంటికి వచ్చే సమయంలో మక్కకు నీరు పారేందుకు రాత్రి మోటర్ వేసి అడవి పందుల బెడద నుంచి మక్కను కాపాడుకునేందుకు పొలం చుట్టూ విద్యుత్ తీగలు అమర్చాడు. మంగళవారం ఉదయమే పొలం వద్దకు వెళ్లిన రాజేశం కాలుకు విద్యుత్ తీగ తగలడంతో షాక్ కొట్టి ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. సమయం దాటినా ఇంటికి రాకపోవడంతో అనుమానంతో రాజేశం కొడుకు పొలం వద్దకు వెళ్లి చూసే సరికి అప్పటికే మృతి చెంది ఉన్నాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గోడ దూకి పారిపోయిన గురుకుల విద్యార్థి

- క్షేమంగా ఇంటికి చేరిన విద్యార్థి

వెల్గటూర్, ఫిబ్రవరి 20: కోటిలింగాల ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో నిర్వహిస్తున్న స్తంభంపల్లి మహాత్మ జ్యోతిభాపూలే బాలుర బీసీ గురుకుల పాఠశాల నుంచి ఓ విద్యార్థి మంగళవారం గోడ దూకి పారిపోవడం కలకలం రేపింది. పెగడపెల్లి మండలం నంచర్లకు చెందిన సాయిని జానకిరాం అనే 8వ తరగతి విద్యార్థి మధ్యాహ్నా సమయంలో పాఠశాల ప్రహరీ దూకి పారిపోయాడు. హాజరు తీసుకునే సమయంలో విద్యార్థి లేకపోవడంతో గమనించిన పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ప్రిన్సిపల్ రాజేశం, సిబ్బంది విద్యార్థి కోసం వెతకడం ప్రారంభించారు. పాఠశాల నుంచి తమ కొడుకు పారిపోవడం పట్ల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు మూడు గంటల తరువాత సదరు విద్యార్థి రాజారాంపల్లి బస్‌స్టాండ్‌లో ఉన్నాడనే సమాచారం తెలవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థి పారిపోవడంతో తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. చివరికి విద్యార్థి క్షేమంగా నంచర్లలోని తమ ఇంటికి చేరుకోవడంతో కథ సుఖాంతం అయింది. కాగా జాతరకు వెళ్లాలని విద్యార్థి పారిపోయినట్లు ప్రిన్సిపాల్ రాజేశం తెలిపారు. కానీ సహచర విద్యార్థులు దాడి చేయడంతో తట్టుకోలేక తమ కొడుకు పారిపోయి ఇంటికి వచ్చాడని విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు. ఇలాంటిసంఘటనలు జరుగకుండా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

జన జాతరకు వేళాయె..

నేటి నుంచి మేడారం కుంభమేళా ప్రారంభం

▶▶ నేడు గద్దెకు చేరుకోనున్న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు ▶▶ నాలుగు రోజుల పాటు పూజలందుకోనున్న వనదేవతలు

వరంగల్, ఫిబ్రవరి (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మేడారం జనారణ్యం అవుతోంది. వనదేవతల ఆగమనానికి వేళవుతుండటంతో భక్తులతో మేడారం పోటెత్తుతోంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అద్భుత క్షణాలు బుధవారం సాక్షాత్కరించనున్నాయి. తొలిరోజు సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెకు చేరుకుంటారు. ఈ నేపథ్యంలో మేడారం జనగుడారమవుతోంది. ఎడ్లబండ్లు, కాలి నడకన, కార్లు, ఆటోలు, జీపులు, బస్సుల్లో భక్తులు మేడారం చేరుకుంటున్నారు.

నేటి నుంచి జాతర

తెలంగాణ కుంభమేళాగా పిలిచే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర బుధవారం నుంచి ప్రారంభం కానుంది. రెండేళ్లకోసారి మాఘశుద్ధ పౌర్ణమిన రోజైన బుధవారం నుంచి శనివారం వరకు నాలుగు రోజుల పాటు ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని దట్టమైన అరణ్యంలోని మేడారంలో జరిగే ఈ మహాజాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగున ఉన్న ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. పూర్తిగా ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో జరిగే ఈ జాతరలో ప్రకృతే దైవంగా.. వనదేవతల స్మారకార్థం నిర్మించిన కర్రల వద్దే పూజలు నిర్వహిస్తారు. వనదేవతలకు పసుపు, కుంకుమ, ఒడి బియ్యం, ఎదుర్కోళ్ల తో పాటు బంగారాన్ని (బెల్లం) మొక్కుగా చెల్లిస్తారు.

గద్దెపైకి చేరిన జంపన్న

జాతర నేపథ్యంలో సమ్మక్క తనయుడు జంపన్న కన్నెపల్లి నుంచి మంగళవారం రాత్రి 8గంటలకు జంపన్న వాగు ఒడ్డునున్న గద్దెకు చేరుకున్నారు. పోలెబోయిన వంశీయులు పూజారి సత్యం ఆధ్వర్యంలో పగిడె రూపంలో ఉన్న జంపన్నను గద్దెపై కొలువుదీర్చి పూజలు చేశారు.

నేడు గద్దెకు చేరనున్న సారలమ్మ

జాతర తొలిరోజున కన్నెపల్లి ఆడపడుచు సారలమ్మ గద్దెపైకి రానుంది. సారలమ్మ కొలువైన పల్లె కన్నెపల్లిలో బుధవారం ఉదయమే ప్రధాన పూజారి కాక సారయ్య ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సారయ్యతోపాటు మిగతా పూజారులు ఆలయాన్ని శుద్ధి చేసి అలికి ముగ్గులతో అలంకరిస్తారు. సాయంత్రం ఆలయంలో ఆదివాసీ పూజారులు రహస్య పూజలు జరుపుతారు. ఈ సమయంలోనే పూజారి సారయ్యను సారలమ్మ ఆవహిస్తుంది. సారయ్యకు పూనకం రావడంతో ఆలయం నుంచి గద్దెల వైపు పూజారులు సారలమ్మను తీసుకవస్తారు. కన్నెపల్లి మీదుగా తన తమ్ముడు జంపన్నను పలకరిస్తూ జంపన్నవాగును పూజారులు దాటుతారు. ఈ సమయంలోనే శివసత్తుల పూనకాలతో భక్తుల పుణ్యస్నానాలతో జంపన్నవాగు పులకరిస్తుంది. కన్నెపల్లి నుంచి మేడారంలో ఉన్న సమ్మక్క ఆలయానికి సారలమ్మ చేరుకుంటుంది.



మేడారం జాతరకు తరలివస్తున్న భక్తులు



సమ్మక్క గద్దె



సారలమ్మ గద్దె



కన్నెపల్లి నుంచి జంపన్నను గద్దెపైకి తీసుకొచ్చి ప్రతిష్ఠిస్తున్న వడ్డెలు



మేడారం దారిలో వాహనాల బారులు..



మంగపేట మండలం కమలాపురం నుంచి ఎడ్లబండ్లపై జాతర కొస్తున్న భక్తులు





వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

పగిడిద్దరాజు, గోవిందరాజుల రాక

మంగళవారం మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల నుంచి సమ్మక్క భర్త పగిడిద్దరాజు మేడారం బయలుదేరారు. ఆదివాసీలు కాలినడకన పగిడిద్దరాజును పడిగె రూపంలో తీసుకుని బుధవారం సాయంత్రానికి మేడారంలోని సమ్మక్క గుడికి చేరుకుంటారు. ఇక పగిడిద్దరాజు తమ్ముడు గోవిందరాజులు కూడా బుధవారమే ఏటూరునాగారం మండలం కొండాయి నుంచి బయలుదేరి, మేడారం చేరుకుంటారు. సమ్మక్క ఆలయంలో ముగ్గురికి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం రాత్రి 8గంటలకల్లా మేడారంలోని గద్దెలపైకి చేరుకుంటారు. దీంతో తొలిరోజు జాతర అట్టహాసంగా ప్రారంభం అవుతుంది.

22న సమ్మక్క ఆగమనం

జాతరలో రెండోరోజైన గురువారం 22న మేడారంలోని చిలుకలగుట్టపై రహస్య ప్రాంతంలో సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కిష్టయ్యతో పాటు వడ్డెలు మునిందర్, బొక్కయ్య ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం కుంకుమ భరణి రూపంలో ఉన్న సమ్మక్కను తీసుకుని ప్రధాన పూజారి కిష్టయ్య చిలుకలగుట్టపై నుంచి కిందకు వస్తున్న క్రమంలో ములుగు ఎస్పీ గాలిలోకి కాల్పులు జరిపి సమ్మక్క రాకను స్వాగతిస్తారు. ఆ సమయంలో కోట్లాది భక్తుల జయజయ నినాదాలతో మేడారం హోరెత్తుతుంది. సమ్మక్క ఆగమనంతో దారి పొడవునా వేలాది మేకలు, గొర్రెలు, కోళ్ల తలలు తెగి రక్తం చిందిస్తాయి. పూజారులు అత్యంత భక్తిశ్రద్ధలతో రాత్రి 10గంటల కల్లా సమ్మక్క గద్దెకు చేరుకోవటంతో మహాజాతర తుది ఘట్టానికి చేరుకుంటుంది.

23న మొక్కులు

జాతరలో మూడోరోజు శుక్రవారం గద్దెలపై సమ్మక్క, సారలమ్మలతోపాటు పగిడిద్దరాజు, గోవిందరాజులు చేరుకోవటంతో భక్తులు రాత్రి పగలు తేడా లేకుండా మొక్కులు చెల్లించేందుకు బారులు తీరుతారు. 23వ తేదీ శుక్రవారం వనదేవతలకు మొక్కులు చెల్లింపులు చేస్తారు. తీరొక్క మొక్కులతో వనదేవతలను శరణ కోరుతారు.

24న వనప్రవేశం

జాతరలో చివరి రోజైన నాలుగో రోజు శనివారం సాయంత్రం 6గంటలకు సమ్మక్క తిరిగి చిలుకలగుట్టకు తిరుగు ప్రయాణం అవుతుంది. సమ్మక్క వన ప్రవేశంతో సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు కూడా వారి స్వగ్రామాలకు పయనం అవుతారు. దీంతో జాతర ముగుస్తుంది.

పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 20 : మెట్‌పల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, కౌన్సిలర్లు సమిష్టిగా నిరంతరం కృషి చేయాలని కోరట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పిలుపునిచ్చారు. మంగళవారం మెట్‌పల్లి మున్సిపల్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్ సమావేశాన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు ఛైర్‌పర్సన్ రానావేణి సుజాత-సత్యానారాయణ అధ్యక్షతన సమావేశాన్ని మంగళవారం నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ పలు అంశాలతో కూడిన బడ్జెట్ ప్రారంభ నిలువ రూ. 13.29లక్షలు ఉండగా 2024-25 అంచనా ఆదాయం, గ్రాంట్స్ కలుపుకొని రూ. 1876.25 లక్షలు, వ్యయం 1889.54లక్షలుగా సభ్యుల ముందు ప్రవేశపెట్టి వాటిలోని అంశాలను సభ్యులకు వివరించారు. కమిషనర్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు చేతులెత్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క కౌన్సిలర్ వారి వార్డులోని అభివృద్ధిని కొనసాగించాలన్నారు. వార్డుల్లోని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మంచి నీటి సరఫరా, మురికి కాలువల శుభ్రత, పరిసరాల పరిశుభ్రతను పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

మేడారం సమ్మక్కను సందర్శించిన మాజీ మంత్రి

ధర్మపురి, ఫిబ్రవరి 20: మేడారం సమ్మక్క-సారలమ్మ దేవతలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్-స్నేహలత దంపతులు, పలువురు ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం సందర్శించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతూ పూజలు నిర్వహించినట్లు మాజీ మంత్రి ఈశ్వర్ తెలిపారు. వారి వెంట ధర్మారం ఎంపీపీ కరుణశ్రీ, సింగిల్ విండో ఛైర్మన్లు రమణారావు, బలరాంరెడ్డి, గూడ రాంరెడ్డి పాల్గొన్నారు.

గౌడ కులస్థుల అభివృద్ధికి కృషి

రాయికల్, ఫిబ్రవరి 20: కేసీఆర్ ప్రభుత్వం హయాంలో గౌడ కుల వృత్తి అభివృద్ధికి కృషి చేసిందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో మంగళవారం రేణుకా ఎల్లమ్మ పట్నాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వరూపగోపి, ఎంపీటీసీ సారికగంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు చిలుక శ్రీనివాస్, జగిత్యాల రూరల్ ఎంపీపీ రాజేంద్రప్రసాద్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ తిరుపతి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ సురేష్ పాల్గొన్నారు.

●కిష్టంపేట గ్రామంలో రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ వచ్చేలా కృషి

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి, 20 : అధికారంలో లేకున్న అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ నియోజకవర్గంలో కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధికి దరఖాస్తులు చేసుకున్న వారికి తప్పకుండా వచ్చేలా కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. కొండ్రికర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి మండల ప్రజాపరిషత్ స్పెషల్ నిధులు రూ. 5.42 మంజూరు కాగా ఎంపీపీ మారు సాయిరెడ్డితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ సర్పంచు పీసు తిరుపతి రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మారుతిరెడ్డి, సీనియర్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి, 20 : విద్యార్థులు ఇష్టపడి చదివితే ఎంత కష్టమైనా సునాయాసంగా అర్థమై పరీక్షల్లో మంచి ఫలితాలను పొందవచ్చని పూర్వవిద్యార్థులు అన్నారు. మండలంలోని పెద్దాపూర్ గ్రామ శివారులోని తెలంగాణ గురుకుల పాఠశాలలోని పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు పూర్వవిద్యార్థులు రూ. 10వేల నగదు, స్కూల్ బ్యాగులు, పెన్నులు, పరీక్షల ప్యాడ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కట్కం మహేష్, అల్లూరి మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్, ఉపేందర్, చంద్రయ్య, ప్రిన్సిపాల్ విద్యాసాగర్ ఉన్నారు.

నల్లగొండలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

కొడిమ్యాల, ఫిబ్రవరి 20: మండలంలోని నల్లగొండ గ్రామ శివారులోని శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఎగువ, దిగువ ఆలయాల్లో స్వామి వారి బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమైనాయి. పుణ్యాహవచనం, అంకురార్పణము, అగ్ని ప్రతిష్ఠ, గరుడ పటం కార్యక్రమాలను పండితులు నిర్వహించారు. ఉదయం నుంచి గుట్టపైనున్న, కిందనున్న ఆలయాల్లో భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఛైర్మెన్ సత్యనారాయణరావు కుటుంబ సభ్యులు, ఈవో వి. అనూష, అర్చకులు శ్రీనివాసాచార్యులు, రజినీకాంతాచార్యులు, మనోజ్‌కుమారాచార్యులు, యాగ్నీకుడు శ్రీనాథాచార్యులు పాల్గొన్నారు.

కానున్నాయి. ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రామగుండం కు చెందిన షణ్ముఖ చారి సహకారంతో స్వామి వారి కల్యాణ మంటపం షెడ్డు నిర్మిస్తున్నారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రావు సహకారంతో వాహనాల పార్కిం గ్‌కు మైదానం చదును చేశారు. దాతల సహకారంతో మెట్లు పునర్నిమించారు. ప్రతీ ఏటా మాఘ పౌర్ణమికి ఘనంగా నిర్వహించే స్వామి వారి బ్రహ్మోత్సవాలకు బీరుసాని, వెంకటాపూర్, వెల్గటూర్, పాషిగామ, సిరికొండ, మద్దునూర్, రాయ పట్నం ప్రాంతాలతో పాటు ఇతర పరిసర గ్రామాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు.

రేపటి నుంచి తాండ్ర్యాల వెంకన్న సన్నిధిలో..

కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాలలో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వ రస్వామి సన్నిధిలో ఈ నెల 22 నుంచి జాతరోత్సవాలు ప్రారంభం కాను న్నాయి. 22న విశ్వకేనారాధన, వాసుదేవ పుణ్యాహవచనం, సేవాకాలం, తీర్థప్రాద వితర ణ, 23న ద్వారతోరాధన, అగ్ని ప్రతిష్ఠ, గరుడ కళ్యాణం, గరుడ ప్రసాద వితరణ, 24న స్వామివారి సుప్రభాతం, నిత్యహోమం, పుస్తెలు, మట్టెలు, వస్త్రములు, తలంబ్రాల ఎదుర్కోళ్ళు, భూదేవి శ్రీదేవి సమేత స్వామి వారి కళ్యాణం, మహాఅన్నదానం, 25న రథహోమం, కోళాటాలతో శోభా యాత్ర, 26న మహాపూర్ణాహుతి, చక్రతీర్థోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించబడుతాయని ఆలయ కమిటీ ఛైర్మన్ గడీల గంగప్రసాద్ తెలిపారు. ఈ ఉత్సవాలకు హాజరు కావాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందించారు.

నేటి నుంచి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

వెల్గటూర్: వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి గ్రామ శివారులో గల గుట్టపై పైన స్వయంభుఃగా వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు నేటి నుండి అంగ రంగ వైభవంగా ప్రారంభం



దిగువ ఆలయంలో పూజలు చేస్తున్న పండితులు

సమ్మక్క-సారలమ్మ జాతరకు ఏర్పాట్లు

ధర్మపురి, ఫిబ్రవరి 20: ధర్మపురి గోదావరి నదీ తీరాన గల మోరీల వాగు సమీపంలో ఈ నెల 21 నుంచి 24 వరకు జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరా ఉత్సవాల కోసం వేగవంతంగా ఏర్పాట్లు చేశారు. రెండేళ్లకు ఒక సారి జాతీయ రహదారి ఆనుకుని ఉన్న సమ్మక్క-సారలమ్మ మైదానంలో జరిగే ఉత్సవాలను ఈ ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మైదానం చదును చేయించి గద్దెల చుట్టూ మరమ్మతు పనులు చేసి, రంగులు వేసే పనులు వేగవంతంగా పూర్తి చేయించారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆదేశించారు. ఉత్సవాల పర్యవేక్షకులు, ధర్మపురి ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, పూజారి బైరబోయిన వెంకటయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షులు శంకర్‌రాజు అక్కడే ఉండి వసతుల ఏర్పాట్లు, పనులు పర్యవేక్షించారు. సీఐ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ నవీన్ కుమార్ భారీ సంఖ్యలో బందోబస్తు చేపట్టాలని నిర్ణయించారు.



ధర్మపురి, జగిత్యాల రూరల్ మండలాల్లో జాతరకు సిద్ధమైన అమ్మవారి గద్దెలు

● ఈ నెల 21న బుధవారం ఉదయం పొలిమేర బంధన, అంకమ్మ, లక్ష్మి దేవత, పంచపాండవుల పూజ, రాత్రి 11 గంటలకు సారలమ్మ దేవి వరాల కుండలు, గద్దె నిండుకొనుట గణపతి పూజ, పుణ్యాహవచనం కా ర్యక్రమాలు ఉంటాయని పూజారి బైరబోయిన వెంకటయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఒల్లెపు శంకర్ రాజు తెలిపారు. అలాగే 22న ఉదయం నుంచి సాయంత్రం వరకు హోమం, సుంకు ప్రారంభం, మిరి మిడి, సాయంత్రం 5 గంటలకు వనం గద్దెలు నిం డుట, రాత్రి 9 గంటలకు సమ్మక్కదేవి గద్దె నిండుకొనుట. 23న మొక్కుబడులు కార్యక్రమాలు, 24న బలిహరణ, సాయంత్రం అమ్మవారల వన ప్రవేశం ఉంటుందని ఆయన వివరించారు.

జాతరకు ముస్తాబు

ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ నిర్వాహకులు

జగిత్యాలరూరల్: రాష్ట్రంలో పేరుగాంచిన సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవాలను జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస గ్రామంలోని నర్సింహుల గుట్టపైన ఈ నెల ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులు తెలిపారు. ఈ నెల 21న పొలిమేరబంధన, అంకమ్మలక్ష్మీదేవత, పంచపాండవులపూజ, సారలమ్మ దేవి వరాలకుండలు, గద్దెలు నిండుకొనుట, 22 తేదీన హోమం, సుంకుప్రారంభం, మిరిమిడి, వనంగద్దెలు నిండుకొనుట, సమ్మక్కదేవి గద్దెనిండుకొనుట, 23వ తేదీన మొక్కుబడులు, 24న బలిహరణము కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ఫౌండర్ పడాల రవీందర్, అనువంశికపూజారి బైరబోయిన వెంకటయ్య తెలిపారు.

భక్తులు భారీగా తరలివచ్చి సమ్మక్క-సారలమ్మ దర్శించుకోవాలని వారు కోరారు.

సంక్షిప్త సమాచారం

కోరుట్ల : పట్టణ శివారులోని 923 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని మంగళవారం సీపీఐ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కు వినతి పత్రం అందిచారు. నాయకులు చెన్న విశ్వనాథం, సుతారి రాములు, రాంబాబు, అబ్దుల్ సమీర్ పాల్గొన్నారు.

ధర్మపురి: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ త్వరగా కోలుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పూజలు నిర్వహించారు టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, ఉపాధ్యక్షులు రాజేష్, పాల్గొన్నారు.

పెగడపల్లి : మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఒరుగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాయికల్: రాయికల్ మండలంలోని ఆదర్శ మోడల్ స్కూల్‌లో మంగళవారం ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన దుండగుల ప్రమీల కుమారుడు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందాడు. అలాగే పలువురు పలు అనారోగ్యకారణాలతో బాధపడుతున్నారు. మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బాధితుల కుటుంబాలను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు ఉన్నారు.

కథలాపూర్: జాతీయ గ్రామీణ ఉపాధి హామి పనులకు సంబంధించి కూలీల హాజరుశాతం మరింత పెంచాలని ఏపీవో రాజేంధర్ పేర్కొన్నారు. మండలంలోని చింతకుంట, అంబారిపేట గ్రామాల్లో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు.

ఇబ్రహీంపట్నం: వరితో ఉధృతమవుతున్న కండం తొలిచే పురుగు నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయధికారి దీపిక సూచించారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటించి పంట పొలాలలను పరిశీలించారు. అమె వెంట ఎఈవో శ్యామ్, రైతులు ఉన్నారు.

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట 33/11 కేవీ సబ్‌స్టేషన్ నుంచి చింతకుంటకు విద్యుత్ సరఫరా చేయవద్దని రైతులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. చింతకుంటలో లోవోల్టేజి సమస్య తలెత్తిందని ఇక్కడి నుంచి విద్యుత్ ఇచ్చేందుకు ఎన్‌పీడీసీఎల్ ఏడీఈ, సిబ్బంది ప్రయత్నం చేయగా రైతులు అడ్డుకున్నారు. విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరా చింతకుంటకు చేయమని చెప్పడంతో ఆందోళన విరమించారు. ఊట్‌పల్లి, పెగ్గెర్ల రైతులు ఉన్నారు.

భీమారం: భీమారం మండలంలోని కమ్మరిపేట గ్రామంలో కొండ మల్లన్న స్వామి జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆది శ్రీనివాస్‌కు నిర్వాహకులు సన్మానం చేశారు.

వెల్గటూర్: వెల్గటూర్ మండల కేంద్రంలో రూ.15 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం గ్రామ పంచాయితీ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ శేఖర్ ప్రారంభించారు.